RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 271 గురువారం, ఫిబ్రవరి 19 2026,   పేజీలు - 8   వెల : 3/-




# హైదరాబాద్ ఇక 'నెట్ జీరో' సిటీ..

# ఇండస్ట్రీలన్నీ అవుట్




**ముంబయి,మహారాష్ట్ర :** గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదా యకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రా యపడ్డారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముం బయిలో నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగి ంచారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంట ర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమా వేశంలో దేశంలోని పట్టణాలు, నగరా భివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధా నాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరి ంచారు. దేశ పట్టణాభివృద్ధికి సంబం ధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతో షంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరు ద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలి పారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియ న్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.అభివృద్ధి ప్రస్థానం - విద్య, సాగునీరు స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాస ంస్థలను ఏర్పాటు చేసుకు న్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొ లాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, ప్రపంచవ్యాప్తంగా వివరించారు.

### కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులు ఖరారు

## రేవంత్ కోరుకున్న వారికే



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఏకపక్షంగా విజయం సాధించటంతో అధినాయకత్వం ఇక కొత్త నిర్ణయాలతో సిద్ధం అవుతోంది. అందులో భాగంగా ప్రభుత్వం.. పార్టీలో రేవంత్ కోరుకున్న విధంగా పదవుల ఖరారు.. మార్పుల దిశగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో.. ప్రస్తు తం కేబినెట్ లో ఉన్న ఖాళీల భర్తీతో పాటుగా రెండు మూడు మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. పార్టీ.. ప్రభుత్వంలో కీలక పదవులను భర్తీ చేసేందుకు తుది కసరత్తు జరుగు తోంది.ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ నేతలతో కలిసి ఢిల్లీలో మకాం వేసారు. ఇక.. రాజకీయంగా మరింత బలోపేతం కావాలని రేవంత్ భావిస్తున్నారు. అందుకు హైకమాండ్ సైతం ఫ్రీ హ్యాండ్ ఇచ్చేలా నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా కేబినెట్ విస్తరణ.. నామినేటెడ్ పదవుల్లో రేవంత్ లిస్టుకు ఆమోదం తెలిపేందుకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. అయితే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చిన సమయంలో సీనియర్లకు నామినేటెడ్ పదవులు అప్పగించారు.

### పారదర్శకంగా ఇందిరమ్మ

## ఇళ్లను అందజేస్తాం

: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 :** హైదరాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. సచివాలయంలో హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇవాళ( బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ా1 కింద 4,800 మందికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చామని స్పష్టం చేశారు. 2 కింద హైదరాబాద్ నుంచి 4.22 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. భాగ్యనగరంలో స్థలాల సేకరణతో +o5 నుంచి +o10 వరకు ఇళ్ల నిర్మాణ ప్లాన్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీల ఏర్పాటుపై మంత్రులు సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా అందజేస్తామని.. నిజమైన లబ్ధిదారుల ఎంపికే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## బాల్క సుమన్ అరెస్టును ఖండించిన హరీష్‌రావు

**హైదరాబాద్ :** క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) తీవ్రంగా ఖండించారు.క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు.తెలంగాణ ప్రత్యేకతలురాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు.జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు.ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.




## తెలంగాణ నుంచి రాజ్యసభకు ఆ ఇద్దరు ఫిక్స్,

## కాంగ్రెస్ అనూహ్య ఎంపిక



**హైదరాబాద్ :** కాంగ్రెస్ అధినాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో.. అభ్యర్థుల ఖరారు పైన ఒక నిర్ణయానికి వచ్చింది. తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో పార్టీ ఇద్దరు అభ్య ర్థులను దాదాపు ఖరారు చేసింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ తో చర్చల తరువాత ఈ నిర్ణయం తీసుకుందని సమా చారం. అయితే, బీఆర్ఎస్ పోటీకి దిగకుంటే కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు ఏకగ్రీవంగా పెద్దల సభకు వెళ్లటం ఖాయంగా కనిపి స్తోంది.రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. తెలం గాణ సహా 10 రాష్ట్రాల్లో 37 స్థానాలకు ఎన్నికలు జరగ ున్నాయి. అందులో తెలంగాణ నుంచి రెండు స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయి. ప్రస్తుతం తెలంగాణ నుంచి పెద్దల సభలో సభ్యులుగా ఉన్న బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ పదవీ కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. వీరి స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు ఎంపిక కావాల్సి ఉంది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలంతో కాంగ్రెస్ రెండు స్థానాలు దక్కించుకోవటం సులభంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో.. రెండు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. ఢిల్లీ వర్గాల సమాచారం మేరకు ప్రస్తుత సభ్యులు అభిషేక్ సింఘ్వీ కి తిరిగి రెన్యువల్ కానుంది. సింఘ్వీ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం న్యాయ వ్యవహారాల్లో కీలకం గా మారారు. అదే సమయంలో కాంగ్రెస్ కనిపిస్తోంది.

## ధరణి దోపిడీపై ఉక్కుపాదం

### : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 :** ధరణి దోపిడీపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సచివాలయంలో ధరణిపై ఉన్నత స్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ధరణి వ్యవహారంలో తీగ లాగితే డొంక కదిలినట్లు అక్రమాలు బయ ట పడుతున్నాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విచారణలో స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల భారీ దోపిడీ బయటపడిందన్నారు. ధరణి పోర్టల్‌లో లోపాలు సాంకేతికం కాదని.. వ్యవస్థాగతంగా సృష్టించినవేనని తెలిపారు.అనుమానాస్పద భూముల డేటా, లాగిన్ వివరాలు డిలీట్ చేసినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వెంటనే ధరణి పోర్టల్‌పై కోడ్ ఆడిట్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విదేశీ సంస్థ టెర్రాసిస్ నిర్వహణ వల్లే సమస్యలంటూ ఆరోపణలు వచ్చాయని చెప్పుకొచ్చారు.

### ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై స్టే ఎత్తివేత..

## వారిదే నిర్ణయమన్న హైకోర్టు



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీం పట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై ఈరోజు (బుధవారం) హైకోర్టులో విచారణ జరి గింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రి తమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎతి వేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీ సులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవ ంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి ఇచ్చారు.

## రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్, ఖాతాల్లో నిధులు జమ

**అమరావతి :** ఏపీ ప్రభుత్వం రైతులకు బిగ్ అప్డేట్ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం రైతుల కోసం వరు సగా నిర్ణయాలు అమలు చేస్తోంది. ధాన్యం సే కరణ నిధులను 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించింది. ఇక, ఈ నెలలోనే అన్న దాత సుఖీభవ మూడో విడత నిధులను పీఎం కిసాన్ తో కలిపి జమ చేసేందుకు ప్రభు త్వం కసరత్తు చేస్తోంది. పీఎం కిసాన్ నిధులు వచ్చే వారం జమ అయ్యే ఛాన్స్ ఉంది. కాగా.. తాజాగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శనగల సేకరణ... ధరల పైన రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు.ఏపీ ప్రభుత్వం రైతుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి శనగల సేకరణ చేసేందుకు సిద్ధమైంది. నెల నుంచి శనగల కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు వ్యవసా యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటి ంచారు. అంతేకాదు శనగలు కొనుగోలు చేసిన అనంతరం 15 రోజుల్లోనే నగుదును రైతుల బ్యాంక్ అకౌంట్లలో నేరుగా జమ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. నగదు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ రోజు నుంచి రాష్ట్రంలో రైతుల నుంచి శనగల కొనుగోళ్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు.



రబీ సీజన్ 2025-26లో పండించిన శనగలను కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. శనగలను కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, దీని ప్రకారం ఫిబ్రవరి 18 నుంచి సీఎం యాప్ ద్వారా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ప్రకారం రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు అచ్చెన ్నాయుడు తాజా ప్రకటనలో పేర్కొన్నారు.కాగా, రాష్ట్రంలో రబీ సీజన్ లో 3.25 లక్షల హెక్టార్లలో శనగల సాగు జరిగినట్లు అధికారిక లెక్కలు వెల్లడి ంచాయి. ఇందులో భాగంగా దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగినట్లు ప్రభుత్వం అంచనా. అయితే, ముందుగా రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాల్ తమ పంటను నమోదు చేయించుకోవాలి. సీఎం యాప్ ద్వారా వీటి కొనుగోళ్లు చేపట్టేలా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. కొనుగోలు చేసిన శనగలను చేయనున్నారు.

# అంతర్జాతీయంగా మెరిసినా నాగారం సేరినిటీ స్కూల్ విద్యార్థులు

- గవర్నర్ చేతుల మీదుగా'విశిష్ట ప్రతిభా రత్న' అవార్డులు..
- విద్యార్థుల పాఠవాలికి కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి కృషి...







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో సెరినిటీ స్కూల్ నుండి హిందీ సేవా సదన్ మహావిద్యాలయ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు హారిక, ఆరాధ్య గవర్నర్ చేతుల మీదుగా 'విశిష్ట ప్రతిభా రత్న' పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధించి రూ.2,500 నగదు పురస్కారం, బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థులను పాఠశాల తరఫున బుధవారం విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన జనతా ఆటో యూనియన్

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో రూ.40,398 ఆర్థిక సాయం అందజేత -- సభ్యుల సంక్షేమమే లక్ష్యమని యూనియన్ నాయకుల ప్రకటన**





**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** .మెలుకో ఆటో డ్రైవర్స్ అన్నా గ్రేటర్ హైదరాబాద్ జనతా ఆటో డ్రైవర్స్ యూనియన్ తమ సేవాస్ఫూర్తిని మరోసారి చాటుకుంది. యూనియన్‌కు చెందిన సభ్యుడు ఎరోజిపల్లి బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. నిజామాబాద్ జిల్లా బ్రహ్మంపల్లి గ్రామానికి చెందిన బాలరాజు గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ యూనియన్‌లో క్రియాశీలక సభ్యుడిగా పనిచేశారు. జనవరి 31, 2026న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ నేపథ్యంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో, ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ సమక్షంలో మృతుడి కుటుంబానికి రూ.40,398 ఆర్థిక సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని బాలరాజు భార్య స్మితకు ఎస్ హెచ్ ఓ మల్లేష్ చేతుల మీదుగా అందజేసి యూనియన్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, "సభ్యుల సంక్షేమమే మా లక్ష్యం అని అన్నారు. కష్టకాలంలో కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం" అని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ యూనియన్ సేవాభావాన్ని అభినందిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.సభ్యుల ఐక్యత, పరస్పర సహకారం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్న యూనియన్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందింది.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ నగేష్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోజస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 'బాల్య వివాహము భారత్ 1- 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం'లో భాగంగా బుధవారం జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనంలోని మైక్ సదుపాయంతో గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, బాలబాలికలకు విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాల వివరాలు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడంలో అందరూ బాధ్యత వహించాలని చెప్పారు.జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామసభలు, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శాఖ అధికారిణీ హేమ భార్గవి, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, మహిళా శక్తి కేంద్ర కోఆర్డినేటర్ సంతోషి, విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజు, శరత్ మరియు సిబ్బంది సంజీవ్, నవనీత పాల్గొన్నారు అదేవిధంగా జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు

# గుమ్మడిదల ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని గుమ్మడిదల ఏకలవ్య సంఘం అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో లభించిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి గుమ్మడిదల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి వర్గం ప్రజలకు సమాన న్యాయం జరిగేలా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గుమ్మడిదలలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఏకలవ్య సంఘం అందించిన సన్మానం తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. సంఘం సభ్యులు శ్రీనివాస్, అరవింద్, మహేష్, బాలకృష్ణ, రాజు, రమేష్, మహిళలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో బి సి వై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్ గుప్తా మృతి





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు:)** మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ యజమాని, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.అతివేగంగా వస్తున్న కారు చెట్టును ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున కొల్చారం శివారులో హైదరాబాద్ ప్రధాన రహదారి పై జరిగింది. కొల్చారం పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్ యజమాని, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా, తన స్నేహితుడు కామారెడ్డి జిల్లాకు చెందిన విజయ్ తో కలిసి విజయవాడలో జరిగిన బీసీవై పార్టీ బీసీ సింహగర్జన కార్యక్రమానికి హాజరై తిరిగి మెదక్ కు వస్తున్నారు. ఈ క్రమంలో రోహిత్ నడుపుతున్న కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టి పక్కనే ఉన్న కట్ చేసిన చెట్టు మొదలు పై నుండి కిందికి వెళ్ళింది. ఈ సంఘటనలో రోహిత్ గుప్త అక్కడికక్కడే మృతి చెందగా విజయ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రున్ని 108 సహాయంతో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చా రం పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాంపల్లి డబుల్ బెడ్ రూం శివాలయం నందు శివరాత్రి సందర్భంగా అన్నప్రసాద వితరణ



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ 6240 కుటుంబ సభ్యులకు,మేము డబుల్ బెడ్ రూమ్ రాంపల్లి దేవాలయ కమిటీ మహాశివరాత్రి సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఆనందంగా తెలియజేస్తున్నాము అని ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోచారం సీఐ శ్రీ రాజు ఎస్ఐ శ్రీ నాగేశ్వరరావు హౌసింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్రనాథ్ చెర్లపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ గడ్డం యాదగిరి చైర్మన్ మరియు లబ్ధిదారుల సభ్యులు హాజరయ్యారు.ఈ కార్యక్రమం ప్రశాంతంగా మరియు విజయవంతంగా నిర్వహించబడింది. సుమారు 400 మందికి అన్నప్రసాదం వడ్డించాము.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూం రాంపల్లి దేవాలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

# కంటోన్మెంట్ బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి :



**వస్తావా తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్** /.బోర్డు మీటింగ్ ను బహిష్కరించిన అనంతరం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ ప్రాంత ప్రజల హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ గత 6 ఏళ్ళుగా ఎన్నికలు నిర్వహించకుండా, నామినేటెడ్ వ్యవస్థతో నయా రాచరిక పాలనను నడిపిస్తున్న కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ, కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం నామినేటెడ్ సభ్యురాలి ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా నిర్వహిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కంటోన్మెంట్ మెర్జర్ మూవ్‌మెంట్ నినాదంతో కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఇటీవల 8 రోజుల రిలే నిరహార దీక్షను చేశానని, ఆ రిలే నిరహార దీక్షకు ప్రజలు పెద్ద ఎత్తున తమ మద్దతును అందించారని, స్వచ్ఛందంగా దీక్షలో కూడా కూర్చున్నారని అన్నారు.ఈ దీక్ష అనంతరం నియోజకవర్గం లోని మేధావులు, కాలనీ, బస్తీల పెద్దలు, కవులు, కళాకారులతో సమావేశమై వారి అభిప్రాయాలను కూడా సేకరించడం జరిగిందని, ఆ సమావేశంలోనే జె ఏ సి ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ మెర్జర్ మూవ్ మెంట్ వివిధ రూపాల్లో కొనసాగుతుందని చెప్పారు.ప్రజల బలమైన కోరికను ఈరోజు బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్ ని కలిసి కంటోన్మెంట్ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన కంటోన్మెంట్ మెర్జర్ మూవ్ మెంట్ ను కేంద్ర ప్రభుత్వం మరియు రక్షణ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పానని అన్నారు. కంటోన్మెంట్ ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకునేలా, బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ప్రజల పక్షాన వినతి పత్రాన్ని అందజేసి బోర్డు సమావేశాన్ని బహిష్కరించానని అన్నారు.

# ఆదర్శవంతమైన పాలనను అందించండి

**- ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవండి**

**- మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే జిఎంఆర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి**







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
ఆదర్శవంతమైన పాలనను అందిస్తూ ప్రజల కష్టసుఖాల్లో ప్రతి ప్రజా ప్రతినిధి అండగా నిలవాలని మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు.గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలకవర్గం మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, పటాన్ చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు వేసిన ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ప్రజల కష్టసుఖాల్లో ప్రతి ప్రజా ప్రతినిధి అండగా నిలవాలని స్పష్టం చేశారు. నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదర్శవంతమైన పాలన అందించాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, కౌన్సిలర్లు పద్మ వెంకటరామ్రెడ్డి, రాజశేఖర్, సోనీ శేఖర్ రెడ్డి, తుపాకుల రాధిక రాజు, హుస్సేన్, మురళి, సంజీవరెడ్డి, కిషన్, మాధవి సత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి, కుమార్ గౌడ్, చక్రపాణి, పద్మ కుమార్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చక్రీపురం చౌరస్తాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం చెక్రీపురం చౌరస్తా లో గిరిజన ఆరాధ్య దైవం, బంజారాల ఇలవేల్పు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని, నేడు చక్రిపురం చౌరస్తాలో బొంతు శ్రీదేవి యాదవ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, వారి ఆశయాలను స్మరించారు. అనంతరం బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బోధనలు, వారు చూపిన ప్రకృతిని ప్రేమించే తత్వం నేటి సమాజానికి ఆదర్శమని కొనియాడారు. బంజారా జాతి అభివృద్ధి కోసం వారు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారుఈ కార్యక్రమంలో లంబాడీ ఐక్య వేదిక అధ్యక్షుడు హనుమంత్ నాయక్,అరుణ, మహంకాళి టెంపుల్ చైర్మెన్ శంకర్ నాయక్, నరసింహ నాయక్, కిషన్ నాయక్ శ్రీనివాస్ నాయక్ ,ధనుంజయ్ నాయక్ ,శివుడు నాయక్, జగన్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ,దశరథ్ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , జ్మల నాయక్, హీరలాల్ నాయక్, మిట్యా నాయక్ , చాంద్నన్ నాయక్, రెడ్డి నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి ,ప్రకాష్ రెడ్డి గణేష్ గౌడ్ భాను చందర్,రామ రెడ్డి ,మున్నీ,నిర్మలా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**-హాజరైనా ముప్పు శ్రీనివాస్ రెడ్డి.**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్)**శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి మహోత్సవానికి నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , బోర్వెల్ కుషాయిగూడ జోన్ అధ్యక్షులు కందడి శ్రీనివాస్ రెడ్డి, రెడ్యా నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ యూత్ అధ్యక్షులు భద్రు నాయక్ , సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ధీరావత్ హనుమంతు నాయక్ ఉత్సవ కమిటీ నాయకులు బంజారా సోదరి సోదరీమణులు వివిధ పార్టీ నాయకులు అధికారులు, ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, యూనియన్ నాయకులు మరియు వివిధ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక సందేశాలను స్మరించుకుంటూ ఐక్యత, సేవా భావం, సామాజిక సౌభ్రాతృత్వం పట్ల అందరూ తమ కట్టుబాటును వ్యక్తం చేశారు

# చర్చి కాలనీలో చకచకా అభివృద్ధి పనులు.

**- 2 కోట్ల 27 లక్షల తో అభివృద్ధి పనులు**

**- రూ.కోటి 9 లక్షలతో వాటర్ పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మరో రూ.కోటి 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు**

**- పనులను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి, రజితాపరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ పరిధిలోని చర్చి కాలనీలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కాలనీలో కలుషిత మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.కోటి 9 లక్షలతో వాటర్ పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఈ పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.పైపు లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వెంటనే రూ.కోటి 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు గా వారు తెలిపారు.చర్చి కాలనీలో వాటర్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను రూ.2.27 కోట్లతో చేపట్టినట్టుగా చెప్పారు. అతి త్వరలోనే ఈ పనులను పూర్తి చేయనున్నట్లు గా తెలిపారు.కార్యక్రమంలో ఎవీఔా డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి గారు,చర్చి కాలనీ అధ్యక్షులు జానీ, సుధాకర్, లుకాస్,రత్న రెడ్డి,డేవిడ్ ,ప్రవీణ్, సతీష్, సునీల్,రోసి మేరి, కార్తీక్, పుష్పాలమ్మ, ఫ్రాన్సిస్, బాలస్వామి, సల్ల ప్రభాకర్ రెడ్డి,సందీప్,భాస్కర్, రాఘవేంద్ర, వల్లపు శ్రీకాంత్ యాదవ్, సాగ శ్రీధర్, సత్తిరెడ్డి, పాల్గొన్నారు.

# కీసర పల్లవి ఇంటర్ నేషనల్ స్కూల్ నుండి బ్యాంకాక్ యూనిటైడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నా నాగారం సింహా తేజ

**- సంతోషం లో ప్రహ్లాద్ దంపతులు.**

**- సింహా తేజ నీ అభినందించినా రాష్ట్ర బీజేపీ ఓబీసీ కార్యవర్గ సబ్యులు వెంగళా మధుసుధన్..**




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం సత్యనారాయణ కాలనీ ప్రహ్లాద్ దంపతుల కుమారుడు సింహా తేజ బ్యాంకాక్‌లో జరిగిన( ఖచీ ) యు ఎన్ సమావేశంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యువ మార్పు సృష్టికర్త కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి మాస్టర్ సింహా తేజ, ఫిబ్రవరి 11 మరియు 12, 2026 తేదీల్లో థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లోని యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎడ్యుకేషన్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్‌లో విద్యార్థి సంఘానికి గర్వంగా ప్రాతినిధ్యం వహించారు. ప్రతిష్టాత్మక సమావేశం ప్రపంచ విద్యావేత్తలు, పరిశోధకులు, విశ్వవిద్యాలయ నాయకులు, యువ ప్రతినిధులు మరియు విధాన రూపకర్తలను కలిసి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా విద్య యొక్క భవిష్యత్తును తిరిగి ఊహించుకునేలా చేసింది. ఈ వేదిక ఆవిష్కరణ, సమానత్వం మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అభ్యాస వ్యవస్థలపై అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల మంత్రులు మరియు రాయబారులతో ప్రపంచ వేదికను పంచుకోవడం మాస్టర్ సింహా తేజకు నిజంగా గర్వకారణమైన మరియు విశేషమైన క్షణం. విద్యా పరివర్తనను రూపొందించడంలో పెరుగుతున్న యువత స్వరాన్ని సింహా తేజ పాల్గొనడం తన ప్రతిభ ను ప్రతిబింబిస్తుంది. ఈ అనుభవం ఒక అద్భుతమైన అభ్యాస అవకాశం, ఇది అతని భవిష్యత్ విద్యా ప్రయాణాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది మరియు సుసంపన్నం చేస్తుంది. కీసరలోని ప్రౌడ్ పేరెంట్స్ మరియు పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, మాస్టర్ సింహా తేజ ఈ అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ, విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి, స్థిరమైన భవిష్యత్తు కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించమని ప్రోత్సహిస్తూనే ఉంది. బ్యాంకక్ లో జరిగినా సస్టెన్బుల్ డెవలుపెంట్ గోల్స్ కో ఆర్డినేటర్అన్నపూర్ణ చింతలూరీ,పల్లవి ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత చిన్నప్రగడ నేతృత్వం లో విజయవంతంగా జరిగింది. మరియు ఈ కార్యక్రమం లో ,సింహ తేజ, మరియు రిహా, గాంధీ.పాల్గొన్నారు.. ఈ నేషనల్ యునైటెడ్ కాన్ఫరెన్స్ సస్టైటెబుల్ డెవలప్ మెంట్ గోల్స్ లో మన కీసర పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నుండి మన నాగారం వాస్తవ్యులు ప్రహ్లాద్ దంపతుల కుమారుడు సింహా తేజ పాల్గొనాడం విశేషం. ఈ సందర్భంగా నాగారం డివిజన్ పలువురు వక్తలుహర్షం వ్యక్తం చేశారు. సింహ తేజను పలువురు ప్రముఖులు దీవించారు. మరింతా ఉన్నత స్థాయి కి చేరాలని ఆకాక్షించి, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సబ్యులు వెంగళా మధుసుధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ కు తూప్రాన్ మున్సిపల్ ఎన్నికలు ఒక గుణపాఠం.

**- తూప్రాన్ మున్సిపల్ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను మర్చిపోలేదు.**

**- బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సలాక రాజేశ్వర శర్మ....**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది స్థానాలను గెలుచుకొని తూప్రాన్ మున్సిపల్ పీఠాన్ని గెలుచుకుందని మున్సిపల్ కార్యాలయం పై గులాబీ జెండా ఎగరవేశామని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సలాక రాజేశ్వర శర్మ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వందల కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి చేశారని ఆయన చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ బొంది రజిని నాయకత్వంలో తూప్రాన్ మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందుతుందని నాలుగవ వార్డు నుంచి గెలుపొందిన జైపాల్ రాథోడ్ నాయక్ ను తన వార్డులో తానే బలపరిచి గెలిపించానని తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఓటర్లకు సలాక రాజేశ్వర్ శర్మ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కౌన్సిలర్ జయపాల్ నాయక్ రాజేశ్వర శర్మ దంపతులను శాలువాతో సన్మానించారు.

# ప్రజల ఇబ్బందులపై అధికారుల స్పందన -- సూరారం సంత మార్పు

**- రవాణా అంతరాయం నివారణకు చర్యలు -- పర్యావరణ పరిరక్షణపై అవగాహన**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
సూరారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతి వారం నిర్వహించబడుతున్న వారాంతపు సంత కారణంగా నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలపై అధికారులు స్పందించి కీలక నిర్ణయం తీసుకున్నారు. సంత రోజుల్లో వందలాది వాహనాలు నిలిచిపోవడం, అత్యవసర సేవలకు ఆటంకం కలగడం వంటి సమస్యలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేయగా, ట్రాఫిక్ శాఖ తక్షణ చర్యలు చేపట్టింది. స్థానిక పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కొల రవీందర్ ముదిరాజ్ సమస్యను ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి మరియు సూరారం ట్రాఫిక్ సీఐ నర్సింహారావు దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని పరిశీలించిన అధికారులు, ప్రజల రవాణా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారాంతపు సంతను సమీపంలోని తిరుమల కాలనికి తరలించారు. ఈ మార్పుతో ప్రధాన రహదారిపై రద్దీ తగ్గి, వాహనదారులు, ప్రయాణికులకు గణనీయ ఉపశమనం లభించింది.సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సీఐ నర్సింహారావును సాయిబాబానగర్ కాలనీలో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి రవాణా అంతరాయాలు పునరావృతం కాకుండా చర్యలు కొనసాగించాలని కోరారు. అలాగే వారాంతపు సంతల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని, వ్యాపారులకు మైక్ ద్వారా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఐ నర్సింహారావు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. చట్టాల అమలులో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, వేణు, కృష్ణ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ఓడిన చోటే భారీ మెజారిటీ.

**- తూప్రాన్ వైస్ చైర్మన్ గా సమతా కాశీ రెడ్డి..**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ 6 వ వార్డు లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి ప్రత్యర్థిని 307 ఓట్లతో చిత్తు చేసి విజయకేతనం ఎగారావేసి తూప్రాన్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా సమత కాశీ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు, గత ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు, నిరుత్సాహశీ పడకుండా అదే స్ఫూర్తితో గెలవాలనే పట్టుదలతో ప్రజా సమస్యలతో పోరాడి ప్రజల మనిషిగా ఎదిగి ఈ ఎన్నిక లలో బిఆర్ఎస్ తరఫున పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించి, ఏకంగా తూప్రాన్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను పదవి కోసం రాజకీయాలలోకి రాలేదని కాలనీ, పట్టణ అభివృద్ధి లో భాగంగానే వచ్చానాని అన్నారు, వైస్ చైర్మన్ గా ఎన్నికవ్వడం పట్ల 6 వ వార్డు ప్రజలు,కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజలనుద్దేశించి ప్రసంగం.



ప్రియమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజలకు నా హృదయపూర్వక నమస్కారాలు.
ఈ రోజు నాకు ఎంతో గౌరవకరమైన రోజు. రెండవసారి నామినేటెడ్ సభ్యురాలిగా నియామకం కల్పించిన కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ అధికారులు, గౌ. ఈటెల రాజేందర్ గారు వీ. పెద్దలు మరియు ముఖ్యంగా నా మీద విశ్వాసం ఉంచిన మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.గత సంవత్సరం కాలంలో కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 8 వార్డులలో సుమారు రూ. 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టడం జరిగింది. రోడ్లు, కాల్వలు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి పనులను పూర్తి చేయడం మీ అందరి సహకారంతో సాధ్యమైంది.మీ విశ్వాసానికి ప్రతిఫలంగా రెండవసారి కూడా నామినేటెడ్ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేయడం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది.రానున్న రోజుల్లో సుమారు రూ. 313 కోట్లతో వివిధ వార్డుల్లో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (బిహెచ్ ఏమ్ డి ఏ ) ఆధ్వర్యంలో 7. ఇది కంటోన్మెంట్ అభివృద్ధిలో ఒక కీలకమైన మైలురాయి అవుతుంది.అదేవిధంగా కేంద్ర రక్షణ శాఖ ద్వారా కంటోన్మెంట్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు రూ. 50 కోట్లు కేటాయించే విధంగా ఈటెల రాజేందర్ కృషి కొనసాగుతోంది. ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.
రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకుంటాము. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని దశలవారీగా పూర్తి చేస్తూ, అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా సేవ చేయడం నా లక్ష్యం.నా రెండవ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కట్టుబడి ఉన్నాను. మీ అందరి ఆశీర్వాదాలు, సహకారం ఎల్లప్పుడూ నాతో ఉండాలని కోరుకుంటున్నాను.
ధన్యవాదాలు.జై హింద్.
బానుక నర్మద మల్లిఖార్జున్,
నామినేటెడ్ సభ్యురాలు,
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు.

# అక్రమ నిర్మాణాలపై కాప్ర 'తహసీల్దార్' సీరియస్

**- సర్కారు భూమిపై 'రెవెన్యూ' పంజా**
**- జవహర్‌నగర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత**
**- అడ్డుకున్న మాజీ కౌన్సిలర్. శారదా, మనోహర్ రెడ్డి. అధికారులతో వాగ్వాదం..**
**- స్థాస్తవేజులు సరిగ్గా లేకపోతే మళ్లీ జేసీబీ వస్తుంది: ఆర్ఐ రమేష్ హెచ్చరిక**





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
ప్రభుత్వ భూముల ఆక్రమణదారుల గుండెల్లో రెవెన్యూ అధికారులు రైళ్లు పరిగెత్తించారు. మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్‌నగర్ పరిధిలో అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై మంగళవారం అధికారులు విరుచుకుపడ్డారు. ఎమ్మార్వో ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రమేష్ ఆధ్వర్యంలో జేసీబీతో కూల్చివేతలు చేపట్టారు. శాంతినగర్ (9వ డివిజన్)లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఓ ఇంటిని కూల్చివేసేందుకు అధికారులు వెళ్లగా అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. మాజీ కౌన్సిలర్ శారద-- మనోహర్ రెడ్డితో పాటు స్థానిక మహిళలు అధికారులను అడ్డుకున్నారు. సదరు నిర్మాణానికి జీవో 58, 59 కింద రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని మనోహర్ రెడ్డి అధికారులతో వాగ్వాదానికి దిగారు. గతంలో కూడా రెండుసార్లు కూల్చివేతకు వచ్చిన అధికారులను ఇదే రీతిన అడ్డుకోవడం గమనార్హం. పత్రాలు లేకుంటే ఊరుకోం: ఆర్ఐ ఈ సందర్భంగా ఆర్ఐ రమేష్ గట్టిగా స్పందించారు. నిజంగా జీవో 58, 59 పత్రాలు ఉంటే ఇప్పటి వరకు ఎమ్మార్వో కార్యాలయంలో ఎందుకు సమర్పించలేదు?అని నిలదీశారు. అధికారుల విధులను అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తక్షణమే ఆ పత్రాలను కార్యాలయంలో సమర్పించి ధృవీకరించుకోవాలని, అప్పటి వరకు పనులు నిలిపివేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పత్రాలు చూపని పక్షంలో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే కూల్చివేతలు పూర్తి చేస్తామని తేల్చి చెప్పారు. అంతకుముందు, సర్వే నంబర్ 415లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన గోడలను అధికారులు నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా అక్రమ కట్టడాలపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. 9వ డివిజన్ శాంతినగర్‌లో అధికారులను అడ్డుకోవడంపై ఆయన సీరియస్ అయ్యారు. జీవో 58, 59 పత్రాలు ఉన్నాయని చెబుతున్న వారు, వెంటనే వాటిని కార్యాలయంలో సమర్పించి ధృవీకరించుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్ కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.

# దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఏ సి బి దాడులు.

**-- టి.పి.ఓపై ప్రధాన ఆరోపణలు, చైన్‌మ్యాన్‌లపై కూడా విచారణ**

**వరుస తనిఖీలతో కుత్బుల్లాపూర్ జోన్ లో హై టెన్షన్**

కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....





కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వరుస దాడులు నిర్వహిస్తోంది. మంగళవారం చింతల్ సర్కిల్ కార్యాలయంలో సోదాలు చేపట్టిన అధికారులు, బుధవారం దుండిగల్ జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయంలో మెరుపు దాడులు నిర్వహించారు. హైదరాబాద్ రేంజ్ ఏసీబీ డిఎస్పీ గంగాదాని శ్రీధర్ ఆధ్వర్యంలో సుమారు 20మంది సిబ్బంది సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాంబర్‌తో పాటు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న టి.పి.ఓపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వరుస ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు స్పష్టం చేశారు.మీడియాతో మాట్లాడిన డిఎస్పీ గంగాదాని శ్రీధర్, ఇంకా ఎవరైనా సంబంధిత అధికారులపై ఫిర్యాదులు ఉంటే ఈరోజు, రేపు కూడా




తమకు అందజేయవచ్చని తెలిపారు. ఒకటి రెండు రోజుల పాటు కార్యాలయంలో సోదాలు కొనసాగుతాయని, అనంతరం కూడా ఈ దర్యాప్తు ఆరు నెలల నుండి సంవత్సరం వరకు కొనసాగవచ్చని వెల్లడించారు.అనధికారికంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్‌మ్యాన్‌లుగా విధులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్నకు స్పందిస్తూ, అలాంటి వారిపై విచారణ జరిపి నివేదికను సంబంధిత ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తున్న చైన్‌మ్యాన్‌ల విషయంలో కూడా మీడియా ప్రస్తావించగా, కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి బదిలీ చేసే విధంగా సిఫార్సు చేస్తామని చెప్పారు.ఇదిలా ఉండగా, మంగళవారం చింతల్ సర్కిల్‌లో సీనియర్ టాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వాహిద్‌పై రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు జరిగిన విషయం తెలిసిందే. వరుసగా రెండు రోజుల పాటు జోన్ పరిధిలో సోదాలు కొనసాగడం అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది.దుండిగల్ సర్కిల్‌లో కొనసాగుతున్న ఈ తనిఖీలు భవిష్యత్తులో మరిన్ని సంచలన విషయాలను వెలుగులోకి తీసుకురావచ్చని భావిస్తున్నారు. అవినీతి ఆరోపణలపై రాజీ ఉండదని, దోషులు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.వరుస దాడులతో కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది

# కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ డాక్టర్ బి. చంద్రశేఖర్ కబడ్డీ ప్లేయర్కు ఆధునిక వైద్యసేవలు

వాస్తవతెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /



..జాతీయ వేదికపై పునరాగమనం – కబడ్డీ స్టార్ నందిని సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఆధునిక వైద్యసేవలు – డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారని, క్రీడల్లో గాయాలపాలైన వారు తమ కెరియర్ ఇక ఆగిపోతుంది అనుకోకుండా వారిని సరైన వైద్యసేవలు అందించి ముందడుగు వేసేలా సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం కృషిచేస్తోందని డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి తెలిపారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో కేరియర్ ప్రమాదంలోకి నెట్టిన సమయంలో కిమ్స్ సన్షైన్ హాస్పిటల్స్ షోల్డర్ అండ్ స్పోర్ట్స్ సర్జరీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో అందించిన వైద్య సేవలతో తీవ్రమైన మోకాలి గాయాలను అధిగమించిన కబడ్డీ స్టార్ రామావత్ నందిని జీతీయ వేదికపై తిరిగి పునరాగమనం చేసిన సందర్భంగా బుధవారం బేగంపేటలోని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో నందిని ఘనంగా సన్మానించారు.2022లో నందిని కుడి మోకాలిలో ఏసీఎల్ లిగమెంట్ గాయం కావడంతో పోటీ క్రీడలకు దూరమయ్యారు. ప్రత్యేక వైద్యం కోసం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ షోల్డర్ అండ్ స్పోర్ట్స్ సర్జరీ డైరెక్టర్ డాక్టర్ బి. చంద్రశేఖరు సంప్రదించారు. ఏసీఎల్ రీకన్ స్ట్రక్షన్ శస్త్రచికిత్స అనంతరం కొన్ని నెలల్లోనే మళ్లీ మైదానంలోకి వచ్చి పోటీలను ప్రారంభించారు. 2024లో అదే మోకాలికి మళ్లీ గాయం అయింది. ఈ సారి మెనిస్కస్ దెబ్బతింది. డాక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో డాక్టర్ల బృందం సమయోచిత శస్త్రచికిత్స, రీహ్యాబిలిటేషన్ అందించడం ద్వారా గాయం పూర్తిగా నయమై మూడు నెలల్లోనే తిరిగి క్రీడల్లో అడుగు పెట్టారు. అసాధారణమైన ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగిన నందిని ఇప్పుడు తెలంగాణ తరపున 72వ సీనియర్ నేషనల్ ఉమెన్స్ కబడ్డీ చాంపియన్షిప్ లో పాల్గొనడానికి ఎంపికయిందని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆమె ఆచెంచల ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తికి గౌరవంగా కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి నేతృత్వంలో నందిని సత్కరించారు. డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారులకు గాయాల నివారణ, ఆధునిక స్పోర్ట్స్ మెడిసిన్ రీహ్యాబిలిటేషన్ పై అవగాహన కల్పించడంతో పాటు సరైన నిపుణుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తే కేరీర్ కు ముగింపు కాదనే విషయం తెలుసుకోవాలన్నారు. హైదరాబాద్ ఫార్మా హబ్, టెక్నాలజీ హబ్ ల తో పాటు స్పోర్ట్స్ ఆర్థోస్కోపీ మెడిసిన్ హబ్ గా కూడా చేయవచ్చున్నారు.
ఈ సందర్భంగా (మాజీ భారత కబడ్డీ క్రీడాకారుడు), డీఎస్పీ వేణుగోపాల్, తెలంగాణ బాస్కెట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి పృధ్వీశ్వర్ రెడ్డి, సిఎస్ఎస్ హెచ్ క్లినికల్ హెడ్ డాక్టర్ సుమన్ తడగొండ, హైదరాబాద్ క్రికెట్ అకాడమి, రంజీ టీం సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రాజేష్, సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ ఫౌండర్ సీఈఓ, పుల్లెల గోపీచంద్ అకాడమి నరేష్ కుమార్ తదితరులు పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు. భారతదేశంలో 80 శాతం మంది క్రీడాకారులు స్పోర్ట్స్ గాయాల కారణంగా క్రీడలకు దూరమవుతున్నారని, అలాంటి వారికి తిరిగి ఆధునిక వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తున్న కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కుషాల్, డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి తదితరుల నేతృత్వంలో నందిని ఘనంగా సన్మానించారు.

# కులం పేరుతో మహిళను దూషించిన ఘటనలో నిందితుల రిమాండ్

**- మెదక్ డియస్పి డి. ప్రసన్నకుమార్ .**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )
మెదక్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజకీయ మద్దతు విషయంలో ఏర్పడిన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కులం పేరుతో మహిళను దూషించడమే కాకుండా, ఎమ్మెల్యే వాహనంపై రాళ్లతో దాడి చేసి చంపాలనే ప్రయత్నం చెసిన ఘటనకు సంబంధించి నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మెదక్ డియస్పి డి. ప్రసన్నకుమార్ తెలిపారు. మెదక్ డియస్పి డి. ప్రసన్నకుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో 15వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి భర్త మల్లికార్జున్ గౌడ్ మరియు అతని అనుచరులు ఆమెను బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అయితే ఆమె ఇందుకు నిరాకరించడంతో, 09-02-2026 తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో మల్లిఖర్జున్ గౌడ్



ఆమెను కులం పేరుతో దూషిస్తూ బూతు మాటలు మాట్లాడినట్లు ఫిర్యాదు అందినట్లు తెలిపారు.ఈ ఘటన విషయమై బాధితురాలు స్థానిక ఎమ్మెల్యే గారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే .ఆమెను పరామర్శించేందుకు బయలుదేరిన సమయంలో, పిట్లం బేస్ చెరువు కట్ట వద్ద బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మల్లిఖ ర్జున్ గౌడ్, జీవన్ రావు, వేణు, హబీబ్, మల్లేష్ తదితరులు కలిపి మొత్తం 23 మంది కలిసి ఎమ్మెల్యే వాహనంపై రాళ్లతో దాడి చేసి చంపాలనే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో వాహనానికి నష్టం వాటిల్లడంతో పాటు ఎమ్మెల్యే గారికి మరియు ఆయన అనుచ రులకు గాయాలు అయినట్లు పేర్కొన్నారు. దాడిని అడ్డుకు నేందుకు ప్రయత్నించిన ఓ మహిళపై మల్లికార్జున్ గౌడ్ ఛాతిపై చేయి వేసి తోసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గోదాల అఖిలను కులం పేరుతో దూషించిన ఘటనపై సంబంధిత సెక్షన్లతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డియస్పి గారు తెలిపారు. ఈ కేసులో కొందరు నిందితులు పరారీలో , వారిని త్వరలోనే అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# గుమ్మడిదలలో రాష్ట్ర నాయకుడికి ఘన సన్మానం

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:
గుమ్మడిదలలో నవ చైతన్య మాల సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని శ్రమించి, బిఆర్ఎస్ పార్టీకి చైర్మన్ పదవి కైవసం కావడంలో కీలక పాత్ర పోషించినందుకు సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గుమ్మడిదల అభివృద్ధికి ఆయన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానం కలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సంఘంసభ్యులు,నాయకులుకార్యకర్తలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు శ్రీకారం.. వేద మంత్రాలు, మంగళవాయిద్యాలతో ఆధ్యాత్మిక సందడి

హైదరాబాద్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మో త్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూల వర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సే నారాధన, జలపూజ, పుట్టమ ట్టిలో నవధాన్యాలు నాటడం తోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంట లకు స్వస్తి వాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్య్ర కమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటా చార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొ న్నారు. లక్ష్మీనరసి ంహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘ టాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధి కారు రద్దు చేశారు.బ్రహ్మోత్సవాలు ఇలా..ఫిబ్రవరి 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకు రార్పణఫిబ్రవరి 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం,



సాయంత్రం భేరి పూజ.ఫిబ్రవరి 20 న ఉదయం మత్స్యావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారా యణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవఫిబ్రవరి21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంస వాహన సేవఫిబ్రవరి22 న శ్రీ కృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహన సేవ.ఫిబ్రవరి23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవఫిబ్రవరి 24 న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుకఫిబ్రవరి 25 న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవంఫిబ్రవరి 26న రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవంఫిబ్రవరి27 న స్వామి వారి చక్రతీర్థ స్నానం.ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూల వరులకు నిర్వహించే సహస్ర పరిసమాప్తి.

# క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ అరెస్ట్



మంచిర్యాల : మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులు అదే పంథాను ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినా బెదిరింపులు, దాడులకు పాల్పడుతూ కైవసం చేసుకుంటున్నారు.మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ఎన్నిక జరుగకుండా అడుగడుగునా పోలీసుల సహకారంతో అడ్డుకుంటు న్నారు. కాంగ్రెస్ దౌర్జన్యాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బుధవారం పోలీసులు అరెస్టు చేశారు.గత రెండు రోజులుగా బాల్క సుమన్ ఇంటిని ముట్టడించిన పోలీసులు ఇవాళ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసులపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో బాల్కసుమన్‌కు నోటీసులు అందజేసి అరెస్టు చేశారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీని ఎట్టైనా చేజిక్కించుకోవాలనే కుట్రతో కాంగ్రెస్ ప్రభు త్వం అక్రమ కేసులు పెడుతున్నదని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు.తమపై కాంగ్రెస్ నాయకులు రాళ్ళు రువ్వడమే కాకుండా పోలీసులు తమపై లాఠీచార్జ్ చేసి, మళ్లీ కేసులు కూడా తమ మీదే పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గులేకుండా కొంత మంది పోలీసులు మంత్రి వివేక్ కు ఊడిగం చేస్తున్నారని, ఈ అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో అనుమతి లేకుండానే వైద్యం..

## 250 ప్రైవేటు హాస్పిటల్స్ సీజ్‌కు రంగం సిద్ధం..




హైదరాబాద్ : మేడ్చల్ జిల్లాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న 250 ప్రైవేటు ఆసుపత్రులపై కొరడా ఝుళిపిం చేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధమైంది. ఆయా ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గత ఆరు నెలలుగా చేపట్టిన సర్వేలో ఈ అక్రమాలు వెలుగుచూశాయి. నిబంధనలు ఉల్లంఘి ంచిన యాజమాన్యాలకు మూడు రోజుల గడువునిస్తూ.. అప్పటి వరకు కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించారు.

హైలైట్:అనుమతి లేకుండానే వైద్యంవిద్య, వైద్యంతో వ్యాపారం చేయకూడదని అంటుంటారు. కానీ ప్రస్తుతం ఆ రెండే ప్రధాన వ్యాపారాలుగా మారాయి. కొందరు అక్రమార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండానే హాస్పిటల్స్ ఓపెన్ చేసి వైద్యం చేస్తున్నారు. కొందరైతే నకిలీ డాక్టర్లతో వైద్యం చేయిస్తూ.. ప్రజల ప్రాణాల మీదుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని ప్రైవేటు హాస్పిటల్స్‌పై తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది.నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ఉండాల్సిన ముందస్తు రిజిస్ట్రేషన్ లేకుండానే వైద్య సేవలు నిర్వహిస్తున్న దాదాపు 250 ప్రైవేటు ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్ణయించారు. వీటిలో హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని 224 ఆసుపత్రులు ఉండగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మరో 26 హాస్పిటల్స్ ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా ఫేక్ డాక్టర్లు, అనధికార హాస్పిటల్స్‌ను గుర్తించేందుకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో ఈ అక్రమాలు వెలుగుచూశాయి.హైదరాబాద్ జిల్లా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. వైద్య వృత్తిలో ఉన్నవారు నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా హాస్పిటల్స్ నడపడం సరికాదని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న హాస్పిటల్స్ తమ వద్ద ఉన్న పత్రాలను సమర్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసే వరకు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే.. అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా డాక్టర్లను ఇతర సిబ్బందిని నియమించుకున్న హాస్పిటల్స్‌పైనా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడి ంచారు .మరోవైపు అర్హత లేని వ్యక్తులు హాస్పిటల్స్ నడుపుతున్నట్లు తేలితే వాటిని తక్షణమే సీజ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. నోటీసులు అందుకున్న హాస్పిటల్స్ సరైన వివరణ ఇవ్వకుంటే నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 50 వేల నుంచి 5 లక్షల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ు+వీజ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుండగాని శ్రీనివాస్ తెలిపారు.హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 4 వేల వరకు ప్రైవేటు హాస్పిటల్స్, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఫేక్ డాక్టర్లను ఏరివేసేందుకు అధికారులు ప్రస్తుతం వైద్యుల సర్టిఫికేట్లను, లైసెన్సులను నిశితంగా పరిశీలిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వందలాది మంది ఫేక్ డాక్టర్లపై ఇప్పటికే కేసులు నమోదైన నేపథ్యంలో.. తాజా తనిఖీలు నగర వైద్య రంగంలో కలకలం రేపుతున్నాయి.

# మెదక్ జిల్లా కొల్చారంలో రోడ్డు ప్రమాదం.. బట్టల వ్యాపారి దుర్మరణం



మెదక్ జిల్లా :మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.. గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, మల్కాజిగిరి : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్న పేదలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు ఫిబ్రవరి చివరి వారంలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్న పేదలకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల క్యూర్ పరిధిలో త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం (ఫిబ్రవరి 17) సెక్రటేరియట్‌లో క్యూర్ పరిధిలో హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ మురికివాడల్లో నివసిస్తున్న పేదలు ఇతర ప్రాంతాల్లో ఇళ్లను తీసుకోవటానికి ఇష్ట పడటం లేదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నగరానికి దూరంగా వెళితే.. తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందని వారు ఆసక్తి చూపటం లేదని వివరించారు.గతంలో 42 వేల నివాసాలు నిర్మించగా అందులో సగం మంది మాత్రమే శివారు ప్రాంతాల్లో నివసిస్తున్నారని తమ సర్వేలో తేలినట్లు హౌసింగ్ శాఖ అధికారులు చెప్పారు. దీంతో నిరుపేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా ఇళ్లను నిర్మించే ఆలోచన చేయాలన్నారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఐదు నుంచి పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. కేబినెట్ సమావేశంలో ఈ విషయంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్ నగరంలోని మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, 4 జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అక్కడ ఉన్న లబ్ధిదారులు, ఎన్ని ఇళ్లను నిర్మించవచ్చుననే వివరాలతో పది రోజుల్లో నివేదిక అందించాలన్నారు. శిథిలావస్థకు చేరిన జేఎన్ఎన్‌యూఆర్ఎం



నివాసాల స్థానంలో కూడా కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

మూడు కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న మట్నత్తం 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్లతో పాటు ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మార్చి చివరి నాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేయడంతోపాటు మౌలిక వసతులకు హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరు చేయాలని సూచించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంట్ మీటర్లను డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల పేర్లమీదకు బదిలీ చేయాలన్నారు.

# క్యాతనపల్లిలో కొనసాగుతన్న బంద్.. బాల్క సుమన్ ఇంటి ముందు మోహరించిన పోలీసులు



క్యాతనపల్లి :క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌లో ఆడ బిడ్డలపై మీద కాంగ్రెస్ దౌర్జన్యం చేయ డాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్, సీపీఐ ఆధ్వర్యంలో బంద్ కొనసాగుతోంది. మున్సి పాలిటీలోని వ్యాపారులు, వివిధ సంఘాలు, ప్రజలు ప్రజా తీర్పుకు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు.

బంద్ సందర్భంగా మున్సిపాలిటీలో భారీగా పోలీసులు మోహరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యను హౌస్ అరెస్టు చేశారు. ఇక నిన్న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పోలీసు సిబ్బందిపై దాడి చేశారని బాల్క సుమన్‌పై కేసు నమోదుచేశారు. ఈ నేపథ్యంలో బాల్క సుమన్‌ను అరెస్టు చేసేందుకు భారీగా పోలీసులు ఆయన ఇంటి ముందు చేరుకున్నారు. ఈ విషయం తెలిసి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నాయి. దీంతో బాల్క సుమన్ ఇంటి ముందు ఉద్రిక్తత నెలకొంది.

# ఇందాపూర్ డెయిరీతో జరిగిందిదే బొత్సా సంచలనం

**అమరావతి :** లడ్డూ వివాదం కొత్త మలుపు తీసుకుంది. లడ్డూ వివాదం పైన శాసన మండలిలో వివాదం చోటు చేసుకుంది. వైసీపీ సభ్యులు ఇందాపూర్ డెయిరీ గురించి ప్రస్తావిస్తూ అధికార కూటమిని టార్గెట్ చేసారు. దేవదేవుడి ప్రసాదంపై అసత్యాలు ప్రచారం చేశారని.. ఎలాంటి కొవ్వు లేదని సీబిఐ తేల్చిందని శాసనమ ండలి విపక్షనేత బొత్సా సత్యనారాయణ మండిపడ్డారు. వాస్త వాలు తేల్చాల నే సభలో చర్చించమని కోరుతున్నామని బొత్సా పేర్కొన్నారు.శాసన మండలిలో ఇందాపూర్ డెయిరీపై చర్చకు వైయస్ఆర్‌సీపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో, బొత్సా సత్యనారాయణ ఇదే వివాదం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక డొల్ల బడ్జెట్ పెట్టారని విమర్శించారు. హెరిటేజ్ సంస్థ ఇందాపూర్‌తో చీకటి



ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చిం చాల్సి ఉందేనని డిమాండ్ చేసారు. ఏ వర్గం అవ సరాలు తీర్చలేని బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఆరోపించారు. తాము చర్చించాలని కోరితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండి పడ్డారు. తాము చెప్పిన దాంట్లో అవాస్త వాలు ఒటే వాస్తవాలు తేల్చడానికి చర్చకు రావాలని.. తాము ఆధారాలతో సహా నిరూపిస్తామని బొత్సా సవాల్ చేసారు. 320కి కొనుగోలు చేసే నెయ్యి 700 కి పెంచడం వెనుక కారణం తెలియాలన్నారు. పాల రేటు అప్పట్లో తక్కువ ఇప్పుడు పెరిగిం ంటున్నారని.. ఏ సంవత్సరంలో పాల రేటు ఎంతో చర్చపెట్టాలని డిమాండ్ చేసారు.మండలి లో చర్చ కోసం డిమాండ్‌చంద్రబాబు, పవన్‌కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని బొత్సా కోరారు.

# మోహన్ బాబు అరెస్టుపై తేల్చేసిన హైకోర్టు.. కీలక ఆదేశం..



**అమరావతి :** గత నెలలో తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద విద్యార్థి సంఘాల నేతలు ఆందో ళనకు దిగారు. యూనివర్సిటీ విద్యార్థుల ఫీజుల విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తోందంటూ నిరసనలు చేపట్టారు. దీంతో వారిని మోహన్ బాబు యూనివర్సిటీకి చెందిన బౌన్సర్లు కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. అయినా వారిని విడిచి పెట్టలేదు. చివరికి బయటి వ్యక్తుల జోక్యంతో ఆయా విద్యార్థి నేతల్ని విడిచి పెట్టినట్లు తెలుస్తోంది.దీనిపై తిరుపతి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇం దులో భాగంగా మోహన్ బాబు తన యూనివర్శిటీ ఎదుట ఆందోళనకు దిగిన విద్యార్థి నేతల్ని కిడ్నాప్ చేయించారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఇందుకోసం మోహన్ బాబు స్వయంగా తన పీఆర్వో సతీష్ కు ఆదేశాలు ఇచ్చినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు.
అలాగే మెసేజ్ కూడా పెట్టారు. దీనిపై తదుపరి చర్యలకు పోలీసులు సిద్ధమవుతున్న వేళ మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. తనను అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి.. ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చారు. దీనిపై లోతైన విచారణ జరపాలని నిర్ణయించి కేసు విచారణను మార్చి 3కు వాయిదా వేశారు.


## అంబటి రాంబాబుకు బెయిల్- ఆ పిటీషన్ డిస్మిస్



**అమరావతి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు భారీ ఊరట లభించింది. న్యాయస్థానంలో ఆయనకు బెయిల్ లభిం చింది. ఈ మేరకు గుంటూరు జిల్లా కోర్టు కొద్దిసేపటి కిందటే బెయిల్ మంజూరు చేసింది. అంబటి రాం బాబును తమ కస్టడీకి అప్పగిం చాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జిల్లా సెషన్స్ న్యాయ స్థానం జడ్జి కొట్టివేశారు. దీన్ని తోసిపు చ్చారు. ఈ కేసులో కస్టడీ అవసరం లేదని అభిప్రాయపడ్డారు.అంబటి రాంబాబు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న అనంతరం కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తన సొంత నియోజకవర్గం సత్తెనపల్లిలో అక్రమంగా లక్కీ డ్రా నిర్వహించారనే ఆరోపణలతో అంబటి రాంబాబు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. 2023 సంక్రాంతి సంబరాల పేరుతో కోట్ల రూపాయలను వసూలు చేశారనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఆయనపై కేసు నమో దైంది.ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్నారు. విచారణను ఎదు ర్కొంటోన్నారు. ఇటీవలే విచారణ నిమిత్తం గుంటూరు న్యాయస్థానానికి హాజరయ్యారు. ఆయన తరఫు న్యాయవాదులు దాఖలు చేసిన బెయిల్ పిటీషన్ పై విచారణ చేపట్టింది గుంటూరు కోర్టు. ఇరు పక్షాల వాదోపవాదాలను ఆలకించిన తర్వాత విచారణను నేటికి వాయిదా వేసింది. నేడు మళ్లీ బెయిల్ పిటీషన్ పై విచారణ జరిపింది.లక్కీ డ్రా కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉందని, ఈ దశలో అంబటి రాంబాబుకు బెయిల్ ఇవ్వడం వల్ల తన పలుకుబడిని ఉపయోగించి దర్యాప్తును ప్రభావితం చేయవచ్చని పోలీసుల తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వాదన లతో న్యాయమూర్తులు ఏకీభవించలేదు. ఈ కేసులో కస్టడీలోకి తీసుకుని విచారణ జరపాల్సిన అవసరం లేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. కస్టడీకి ఇవ్వాలంటూ ఇచ్చిన పిటీషన్ ను కొట్టివేశారు. అంబటికి బెయిల్ ఇచ్చారు.

# అల్పపీడన ముప్పు రాయలసీమకు హెచ్చరిక

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం మళ్లీ మలుపు తిరుగుతోంది. ఒకవైపు సముద్రంలో అల్పపీడన అలజడి మొదలవ్వగా, మరో వైపు రాయలసీమలో చలి తీవ్రత పెరిగే అవకాశం కనిపి స్తోంది. అమరావతి వాతావరణ శాఖ తాజా బులెటిన్ ప్రకారం ఫిబ్రవరి 18 నుండి రాగల మూడు రోజుల వాతావరణ ఎలా ఉంటుందో చూద్దాంహిందూ మహాసముద్రం మరియు దానిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసా గుతోంది. ఇది సముద్ర మట్టానికి సుమారు 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనంతో విస్తరించి ఉంది. రాగల 24 గంటల్లో ఇది పశ్చిమ వాయువ్య దిశగా శ్రీలంక వైపు ప్రయా ణించి, మరింత బలపడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దిగువ ట్రోపో ఆవరణంలో తూర్పు మరియు ఆగ్నేయ దిశల నుండి గాలులు వీస్తున్నాయి.



రాగల మూడు రోజుల పాటు ఉత్తర మరియు దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం ప్రాం తాల్లో ప్రధా నంగా పొడి వాతావరణమే ఉం డనుంది. అయితే, తెల్లవారుజామున ఒకటి లేదా రెం డు చోట్ల దట్టమైన పొగమంచు కురిసే అవ కాశం ఉంది. వాహనదారులు, ముఖ్యంగా జాతీయ రహదారులపై ప్రయా ణించే వారు అప్ర మత్తంగా ఉండాలని సూచ నలు వెలు వడ్డాయి. ఉష్ణోగ్రతల విష యానికొస్తే, కోస్తాలో కనిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్దగా మా ర్పులు ఉండక పోవచ్చు .రాయలసీమలో పెర గ నున్న చలిరాబోయే రెండు రోజుల్లో రాయ లసీమ జిల్లాల్లో చలి తీవ్రత పెరగనుంది.

# 12వ పీఆర్సీకి ఛైర్మన్, 29 శాతం ఐఆర్

**అమరావతి :** ఏపీలో వేతన సవరణ కోసం 12వ పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే నియమించి, ఐఆర్‌ను 29 శాతం ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేసాయి. నాలుగు డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని నినదించాయి. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే పీఆర్సీ ప్రకటించకుంటే ఛలో అసెంబ్లీ నిర్వహిస్తామని అల్టిమేటం జారీ చేసాయి. బడ్జెట్ లో ఉద్యోగుల పీఆర్సీ.. ఐఆర్ ప్రస్తావన చేయకపోవటం పైన నిరసన తెలిపాయి. తాజాగా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్ల పైన ఎలాంటి స్పందన ఉంటుందనేది కీలకంగా మారుతోంది.విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఉపాధ్యాయ సంఘాలు నిరసనకు దిగాయి. పెండింగ్‌లో ఉన్న 12వ పిఆర్‌సికి తక్షణమే ఛైర్మన్‌ను నియమించడంతోపాటు, ఐఆర్‌ను 29శాతం ప్రకటించాలని, నాలుగు డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ నిర్వహించిన రణభేరి 2.0



డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యా యులు తరలి వచ్చారు. ఉపాధ్యాయుల న్యా యమైన డిమాండ్లు పరిష్కరించకపోతే చలో సచివాలయానికి పిలుపు ఇస్తామని హె చ్చరి ంచారు. శాసన మండలి, శాసన సభలో కల్తీ లడ్డూ గురించి చర్చలు పెట్టి ఇరు పక్షాలు గొడవపడటం తప్ప ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. రణభేరి కార్యక్రమం తర్వాతనైనా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బ్రా గోపిమూర్తి డిమాండ్ చేసారు. ఉద్యోగుల సంక్షేమం చూడాల్సిన ఉందన్నారు.

# నేడు తారకరత్న వర్ధంతి సాయిరెడ్డి ఎమోషనల్ ట్వీట్



**అమరావతి :** టాలీవుడ్ హీరో నందమూరి తారకరత్న మూడో వర్ధంతి నేడు. టీడీపీ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా కుప్పానికి వచ్చిన నందమూరి తారకరత్న 2013 ఫిబ్రవరి 18న తీవ్ర గుండెపోటుకు గురై ఆస్పత్రికి తరలించే సరికి చనిపోయారు. ఆ తర్వాత ఆయన కుటుంబానికి దగ్గర బంధువైన అప్పటి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆస్పత్రిలో తారకరత్న కుటుంబాన్ని ఓదారుస్తూ కనిపించారు. అప్పుడే సాయిరెడ్డి-తారకత్న బంధువులన్న సంగతి అందరికీ తెలిసింది.అయితే ఇవాళ తారకరత్న మూడో వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి ఆయన్ను గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు. ఇందులో నందమూరి తారక రత్న మూడవ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటున్నట్లు సాయిరెడ్డి తెలిపారు. చాలా త్వరగా ఆయన మన మధ్య నుండి వెళ్ళిపోయారు, ఆయన చాలా మంది జీవితాలను తాకిన ఆప్యాయత, వినయం మరియు అంకితభావం యొక్క జ్ఞాపకాలను మిగిల్చారని గుర్తుచేశారు.తారకరత్న మరణం కలిగించిన షాక్, లోతైన విచారం, ఆయనను అభిమానించే వారి హృదయాలలో మిగిల్చిన నిశ్శబ్దం తనకు ఇప్పటికీ గుర్తున్నాయని సాయిరెడ్డి తెలిపారు. ఆయనను ఎప్పుడూ మిస్సవుతూనే ఉంటామని, ప్రేమగా గుర్తుంచుకుంటామని సాయిరెడ్డి తన ట్వీట్ ను ముగించారు. తారకరత్న సతీమణి అలేఖ్యా రెడ్డి కాస్ట్యూమ్ డిజైనర్. తారకరత్న ఎన్టీఆర్ కుమారుడు నందమూరి మోహనకృష్ణ ఏకైక కుమారుడు. తారకరత్నకు ఒకేసారి 9 సినిమాలతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి వరల్డ్ రికార్డు సృష్టించిన చరిత్ర ఉంది. 39 ఏళ్ల వయస్సులోనే ఆయన గుండెపోటుతో చనిపోయారు.

# ఇందాపూర్ నుంచి 10 లక్షల కిలోల నెయ్యి: టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుపతి :** హెరిటేజ్ కు చెందిన ఇందాపూర్ డెయిరీ నుంచి కొనుగోలు చేసిన కల్తీ నెయ్యిని శ్రీవారి లడ్డూ తయారీలో వినియో గించినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న విమర్శల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు తెరపైకి వచ్చారు. ఈ వివాదంపై స్పందించారు. సుదీర్ఘ వివరణ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే ఆవు నెయ్యి కొను గోలులో పారదర్శకత, నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇస్తో న్నామని తెలిపారు. 2004కు ముందు శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై వచ్చిన విమర్శలు, భక్తుల అనుమా నాలను పరిగణనలోకి తీసుకుని, తన హయాంలో ఏర్పాటైన టీటీడీ బోర్డు.. నెయ్యి కొనుగోలు విధానంలో మార్పులు చేపట్టిందని పేర్కొ న్నారు. రవాణా సమయంలో నెయ్యి నాణ్యత దెబ్బతి నకుండా ఉండేటానికి గతంలో ఉన్న 1500 కిలో మీటర్ల సేకరణ పరిధిని 800 కి.మీ.లకు తగ్గించామని, నెయ్యి రవాణా చేసే ట్యాంకర్లకు తప్పనిసరిగా జీపీఎస్ లాక్ సిస్టమ్‌ను అమర్చామని వివరించారు.
డెయిరీ ప్రాసెసర్ల తయారీ సిద్ధతను అంచనా వేసేందుకు ఎంఆర్ఎల్ స్కోర్ బోర్డ్ విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. ఎఫ్ఎస్ఎస్ఆర్ రూపొందించిన నిబంధనలతో పాటు, మిల్క్ ఫ్యాట్ ప్యూరిటీ పరీక్షలు, సెన్సరీ పారామీటర్స్ ను కఠినతరం చేసినట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు. 2024 నుండి 2025 మధ్య కాలంలో గుత్తాధిపత్యానికి తావివ్వకుండా ఏడు విడతలుగా టెండర్లు నిర్వహించి, పారదర్శకంగా మొత్తం 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు చర్యలు తీసుకున్నామని అన్నారు.2024 నుండి నందిని డెయిరీని తప్పించారనే ప్రచారంలో వాస్తవం లేదని, మొత్తం ఏడింట్లో నాలుగు టెండర్లు ఆ సంస్థకే దక్కాయని ఆయనర గుర్తు చేశారు. కేజీ రూ. 495 తో 10 లక్షలు కేజీలు, రూ. 513తో 20 లక్షల కేజీలు, రూ. 600 లతో 10 లక్షల కేజీలు, రూ. 716.92తో 20 లక్షల కేజీల నెయ్యిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. దీనిలో 10 లక్షల కేజీల నెయ్యి మాత్రమే సరఫరా చేయగలమని కేఎంఎఫ్ తెలిపిందని అన్నారు. 2019-24 మధ్య నందినీ డైరీకి ఎటువంటి టెండర్లు ఇవ్వలేదని పేర్కొన్నారు.ఇందాపూర్ డెయిరీకి మాత్రమే టెండర్ ఇచ్చారనడం అవాస్తవమని, ఏడింట్లో రెండు టెండర్లు ఈ సంస్థకు





లభించాయని బీఆర్ నాయుడు తెలిపారు. రూ. 658 తో 6.5 లక్షలు కేజీలు, రూ. 657 తో 3.5 లక్షల కేజీలు మొత్తంగా 10 లక్షల కిలోల నెయ్యి సరఫరా చేయడానికి ఇందాపూర్ ముందుకు వచ్చిందని పేర్కొన్నారు.2016లో ఆవు పాల ధర రూ.17 నుండి రూ.20 మధ్య ఉన్నప్పుడు ఆవు నెయ్యి ధర రూ.278గా ఉండేదని, ప్రస్తుతం ఆవు పాల ధర రూ.42 కు పెరగడంతో మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇప్పుడు నెయ్యి ధర రూ. 658 లకు పెరిగిందని వివరించారు. కమిషన్ల కోసం రేటు పెంచారనడంలో అర్థం లేదని ఎన్డీడీబీ సూచించే ధరలను పరిగణనలోకి తీసుకున్నామని బీఆర్ నాయుడు తెలిపారు. పెరిగిన ధరల వల్ల నందిని డెయిరీ 20 లక్షల కిలోల నెయ్యిని సరఫరా చేయలేమని, 10 లక్షల కిలోలను మాత్రమే సరఫరా చేస్తామని చెప్పడం వల్ల రవాణా పరిధిని దాటి ఎల్ 2 గా నిలిచిన జాతీయ స్థాయి డైరీలకు అవకాశం ఇచ్చామని ఆయన అన్నారు. 2019-24 మధ్య ఇందాపూర్ డెయిరీ టెండర్లలో పాల్గొనలేదని, 2019-24 మధ్య ఆరు సార్లు టెండర్లలో పాల్గొందని చెప్పారు.

# టీమిండియా సూపర్ 8 ప్రత్యర్థులు ఫిక్స్, ఎవరితో ఎప్పుడు ఆ టీంతోనే అసలు టెన్షన్



టీ20 ప్రపంచ కప్ కీలక దశకు చేరుకుంది. అసలైన సమరం మొదలు కానుంది. సూపర్ 8 కు జట్లు దాదాపు ఖరారయ్యాయి. టీమిం డియా సూపర్ 8 ప్రత్యర్థులు ఎవరో తేలిపో యింది. సూపర్ 8 దశలో మూడు టీంలతో సూర్య సేన తలపడనుంది. అయితే, ప్రపంచ కప్ నుంచి ఆసీస్ నిష్క్రమించింది. అనూ హ్యంగా చిన్ని జట్లు సూపర్ 8 వైపు దూసు కొస్తున్నాయి. పాక్ భవితవ్యం నేడు తేలిపో నుంది. ఈ సమయంలోనే టీమిండియా సూపర్ 8 లో ఆడే మూడు మ్యాచ్ లు చావో రేవో అన్నట్లుగా మారుతున్న వేళ ఆ టీం మాత్రం టెన్షన్ పెడుతోంది.

టీ20 ప్రపంచ కప్ లో సూర్య సేన దూకుడు మీద ఉంది. ఆడిన అన్ని మ్యాచుల్లోనూ విజ యం సాధించి సూపర్ 8 లో అడుగు పెట్టి ంది. ఇప్పుడు సూపర్ 8 లో మూడు మ్యాచ్ లు ఆడనుంది. మూడు టీంలతో షెడ్యూల్ ఫిక్స్ అయింది. లీగ్ దశలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అంచనాలకు తగినట్లుగా ఆడలేదు. గ్రూప్–ఏ నుంచి సూపర్–8కు అర్హత సాధించిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది. నెట్ రన్‌రేట్ భారీగా తగ్గిపో వడంతో పాకిస్తాన్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. ఈ రోజు పాకిస్థాన్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో నమీబియాపై తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గెలవకుంటే గ్రూప్ దశలోనే అవమానకర నిష్క్రమణ తప్పదు. పాక్ సూపర్ 8కు చేరితే... సెమీస్ లో భారత్ – పాక్ మధ్య మరోసారి పోరు ఉండే అవకాశం ఉంది.ఇక హోరా హోరీ మ్యాచ్ లు.. ఆ టీం పై కొత్త అంచనాలుకాగా, సూపర్ 8 కు చేరిన టీమిండియా ఆడే మ్యాచుల షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఫిబ్రవరి 22న అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం లో టీమిండియా.. దక్షిణాఫ్రికాతో తలపడనుంది. అదే విధంగా ఈ నెల 26న చెన్నైలో జింబాబ్వేతో టీమిండియా ఆడనుంది. ఇక, చివరి మ్యాచ్ మార్చి 1 న కోల్ కతాలో వెస్టిండీస్ తో టీమిండియా తల పడనుంది. సూపర్–8 షెడ్యూల్‌లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో పాటు జింబాబ్వేతో హై–వోల్టేజ్ మ్యాచ్‌ల కోసం సూర్య సేన సమాయత్తం అవుతోంది. ఇక.. ఈ రోజు టీమిండియా నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడిన తర్వాత, ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో భారత్ సూపర్–8 తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధం అవుతోంది. అయితే, సూపర్ 8 లో ప్రతీ మ్యాచ్ లో గెలుపు తో పాటుగా రన్ రేటు సైతం సీలకంగా మారనుంది. ఈ దశలో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లతో మ్యాచ్ లు కీలకంగా మారనున్నాయి. జింబాబ్వేతోనూ తక్కువ అంచనా వేయటానికి వీలు లేని విధంగా ఆ టీం నిలచింది. వెస్టిండీస్ తో మ్యాచ్ పైన ఎక్కువగా చర్చ జరుగుతోంది. దీంతో..

సూపర్ 8 వేళ రోహిత్ సైన పైన ఫ్యాన్స్ లో మాత్రం భారీ అంచనాలు కనిపిస్తున్నాయి.

# పాక్ గెలవక తప్పని పోరు.. ఓడితే అమెరికాకు బెర్త్




టీ20 వరల్డ్ కప్ భాగంగా ఇప్పటికే సూపర్ 8 (రాబజూవతీ 8) బెర్తులు దాదాపు ఖరారయ్యాయి. మొత్తం 8 బెర్తుల్లో ఏడు బెర్తులు ఖరారైపో యాయి. ఇక మిగిలిన చివరి బెర్తు కోసం పాకిస్తాన్ ఇవాళ నమీబియాతో అమీతుమీ తేల్చుకో బోతోంది. పాయింట్ల ఆధారంగా నేరుగా సూపర్ 8లోకి అడుగుపెట్టాలంటే గెలవక తప్పని పోరు పాకిస్తాన్ కు ఎదురవుతోంది. ఇందులో ఓడితే అమెరికాతో నెట్ రన్ రేట్ లో పోటీ పడాల్సి ఉంటుంది. దీంతో పాకిస్తాన్ జట్టుకు ఈ మ్యాచ్ చాలా కీలకం.గ్రూప్ ఏలో భాగంగా ఉన్న నమీబియా ఇప్పటివరకూ ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ ఓటమిపాలైంది. అయితే భారత్ చేతిలో చిత్తుగా ఓడిన తర్వాత పాకిస్తాన్ ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో నమీబియాతో పోరు కూడా ఆ జట్టుపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. గతంలో రెండు వరల్డ్ కప్ లలో తొలి రౌండ్ లోనే ఇంటి ముఖం పట్టిన పాకిస్తాన్ కు ఈ మ్యాచ్ లో గెలిచి సూపర్ 8కు చేరుకోకపోతే ఇది హ్యాట్రిక్ కాబోతోంది. ఇది పాకిస్తాన్ పై మరింత ఒత్తిడి పెంచే అంశం.

భారత్ తో మ్యాచ్ లో దారుణ ఓటమి తర్వాత జట్టులో పేసర్ షహీన్ అఫ్రిది, సీనియర్ బ్యాటర్ బాబర్ ఆజం స్థానాలకు ముప్పు పొంచి ఉంది. వీరి స్థానాల్లో నసీమ్ షా, ఖవాజా నఫాయ్, అలాగే మరో ఫెయిల్యూర్ ఆల్ రౌండర్ షాదాబ్ స్థానంలో ఫఖర్ జమాన్ వచ్చే అవకాశం ఉంది. కొలంబోలోని సింహాళీస్ స్పోర్ట్స్ క్లబ్ లో జరిగే ఈ మ్యాచ్ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమవుతుంది. ప్రేమదాస స్టేడియంతో పోలిస్తే ఇక్కడి వికెట్ కాస్త పేసర్లకు అనుకూలిస్తుంది. 2021 టీ20 వరల్డ్ కప్ లో నమీబియాపై 189 పరుగులు చేసిన పాకిస్తాన్ ఈ వరల్డ్ కప్ లో తిరిగి అమెరికాపై చేసిన 190 పరుగులే హయ్యస్ట్. దీంతో ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి భారీగా పరుగులు చేసేందుకే పాక్ మొగ్గు చూపే అవకాశం ఉంది.

# లేకపోయినా పర్వాలేదు కొత్త రూల్స్ తో భారీ ఊరట




చిన్న చిన్న అవసరాలకు కూడా పాన్ కార్డు అడుగుతున్నారని ఇబ్బంది పడే వారికి కేంద్రం తీపి కబురు అందించింది. ముఖ్యంగా నగదు డిపాజిట్లు, ఇళ్ల కొనుగోళ్లు, వాహనాల కొనుగోళ్లలో పరిమితులను పెంచడం ద్వారా మధ్య తరగతి వర్గాలకు పెద్ద వెసులుబాటు కల్పించింది.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఆదాయ పన్ను ముసాయిదా నిబంధనలు–2026' సామాన్య పన్ను చెల్లింపుదారులకు పెద్ద ఊరటనిచ్చేలా ఉన్నాయి. పాత కాలపు కఠిన నిబంధనలను పక్కనపెట్టి, మారుతున్న ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పాన్ కార్డు నిబంధనలను సరళతరం చేశారు. కొత్తగా రాబోతున్న ఆదాయపు పన్ను చట్టం–2025లో భాగంగా ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి రానున్న ప్రధాన మార్పులు ఇవే.. ఇప్పటివరకు బ్యాంకులో రోజుకు రూ.50,000 కంటే ఎక్కువ డిపాజిట్ చేయాలంటే పాన్ తప్పనిసరి. కానీ కొత్త ముసాయిదా ప్రకారం ఇకపై రోజువారీ పరిమితి ఉండదు. ఏడాది మొత్తంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖాతాల్లో కలిపి రూ.10 లక్షల వరకు లావాదేవీలు (డిపాజిట్ లేదా విత్ డ్రాయల్) పాన్ లేకుండానే చేసుకోవచ్చు. అంత దాటితేనే పాన్ కార్డు వివరాలు ఇవ్వాలి.2. రియల్ ఎస్టేట్:ఇల్లు, స్థలం కొనుగోలుదారులకు ఊరట కల్పించింది కేంద్రం. నిర్మాణ రంగంలో ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఈ పరిమితిని రెట్టింపు చేశారు. ప్రస్తుతం రూ.10 లక్షలు దాటితే పాన్ అడుగుతున్నారు. కొత్త నిబంధనల ప్రకారం రూ.20 లక్షల లోపు విలువ చేసే స్థలాలు, ఇళ్లు లేదా ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాలకు పాన్ సమర్పించాల్సిన అవసరం లేదు.3. లగ్జరీ కార్లు, వాహనాల కొనుగోలుప్రస్తుతం టూ వీలర్స్ మినహా ఏ వాహనం కొనాలన్నా పాన్ ఉండాల్సిందే. కొత్త నిబంధనల ప్రకారం వాహనం ధర రూ.5 లక్షల లోపు ఉంటే (బైక్ అయినా, కార్ అయినా) పాన్ కార్డుతో పనిలేదు. మధ్యతరగతి వారు కొనే చిన్న కార్లు, స్కూటర్లకు ఇది పెద్ద వెసులుబాటు.4. హోటల్ బిల్లులు ఫంక్షన్ల ఖర్చులుపెళ్లిళ్లు లేదా ఇతర వేడుకల సమయంలో భారీ బిల్లులు చెల్లించే వారికి ఇది ఊరట. హోటల్ బిల్లులు, రెస్టరెంట్ ఖర్చులు లేదా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని రూ.50 వేల నుంచి రూ.1 లక్షకు పెంచారు.5. ఇన్సూరెన్స్ రంగంలో మాత్రం కఠినం మిగతా చోట్ల వెసులుబాటు ఇచ్చిన ప్రభుత్వం, బీమా విషయంలో మాత్రం పారదర్శకత కోసం నిబంధనలు కఠినతరం చేసింది.

# భారత్–యూరప్ వాణిజ్యానికి ఊతం :అదానీ పోర్ట్స్ మార్సెయ్ ఫోస్ ఒప్పందం




భారతదేశం–యూరప్ వాణిజ్య సంబంధాలను మరింత పటిష్టం చేసేందుకు అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ (ఆృాజ్మ), ఫ్రాన్స్‌కు చెందిన పోర్ట్ ఆఫ్ మార్సెయిల్ ఫోస్ కీలక అవగాహన ఒప్పందం (వీశీఖ)పై సంతకాలు చేశాయి. ఇండియా––మిడిల్ ఈస్ట్––యూరప్ ఎకనామిక్ కారిడార్ భాగంగా ఈ సహకారం ఉంటుందని, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత పర్యటనలో ఈ ఒప్పందం ఖరారైందని అధికారులు తెలిపారు.ఈ భాగస్వామ్యం ముఖ్యంగా పోర్ట్ డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీలు, సైబర్ సెక్యూరిటీ, పర్యావరణ అనుకూల సముద్ర మార్గాల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. తద్వారా రెండు ప్రాంతాల మధ్య లాజిస్టిక్స్ సహకారం, నౌకాశ్రయ ఆవిష్కరణలు, సుస్థిర సముద్ర అనుసంధానం గణనీయంగా మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఒప్పందం ప్రకారం, అదానీ గ్రూప్‌కు చెందిన ముంద్రా, హజీరా నౌకాశ్రయాలు తూర్పు ద్వారాలుగా పనిచేస్తూ, భారతదేశాన్ని పశ్చిమ ఆసియాకు కలుపుతాయి. అదే సమయంలో, పోర్ట్ ఆఫ్ మార్సెయిల్ ఫోస్ పశ్చిమ యూరప్ గేట్‌వేగా కారిడార్‌ను పటిష్టం చేయనుంది. ఇది యూరోపియన్ మార్కెట్‌లకు అనుసంధానాన్ని మెరుగుపరుస్తూనే, సుమారు 70 మిలియన్ టన్నుల అదనపు కార్గో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుతుంది.ఈ కారిడార్ 2023లో న్యూఢిల్లీలో జరిగిన +20 సదస్సులో ప్రారంభమైంది. సముద్ర, రైలు, డిజిటల్, స్వచ్ఛమైన ఇంధన మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ఈ బహుళ రవాణా మార్గం, భారత్–యూరోప్ వాణిజ్యానికి ఒక సమర్థవంతమైన, నిర్మాణాత్మక మార్గాన్ని సృష్టిస్తుంది. ఇది కేవలం వాణిజ్య ప్రవాహాలను సులభతరం చేయడమే కాకుండా, పోర్టుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది.ఈ ఒప్పందంపై హోల్‌టైమ్ డైరెక్టర్, జజుూ అశ్వనీ గుప్తా స్పందించారు. "ఈ ఒప్పందం భారతదేశ నౌకాశ్రయ మౌలిక సదుపాయాలను యూరప్‌తో అనుసంధానించడంలో ఒక ప్రధాన మైలురాయి. ఆృాజ్మ నౌకాశ్రయాలు ఇప్పటికే ×వీజుజ కారిడార్‌లోని తొలి దశలను అనుసంధానించగా, మార్సెయిల్ ఫోస్‌తో ఈ భాగస్వామ్యం యూరప్‌కు చివరి లింక్‌ను పూర్తి చేస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ఇది వస్తువులు, సమాచార మార్పిడిని వేగవంతం చేస్తుందని, ఆర్థిక సహకారాన్ని, సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.పోర్ట్ ఆఫ్ మార్సెయిల్ ఫోస్ జజుూ హెర్వే మార్టెల్ మాట్లాడుతూ, కారిడార్‌కు ఈ భాగస్వామ్యం ఒక నిర్ణయా త్మకమైన సమయంలో వచ్చింది. భారతదేశం, మార్సెయిల్ కారిడార్‌కు రెండు చివర్లలో కీలక స్థానాల్లో ఉండటం వల్ల, ఈ వాణిజ్య మార్గాన్ని అభివృద్ధి చేయడంలో, బలోపేతం చేయడంలో ఇద్దరికీ ఉమ్మడి బాధ్యత ఉంది," అని అన్నారు. ఆసియా, యూరప్‌ల మధ్య మరింత సమర్థవంతమైన, స్థితిస్థాపకత కలిగిన, సుస్థిర లాజిస్టిక్స్ కనెక్షన్‌కు తోడ్పడాలని ఈ రెండు పోర్ట్‌లు లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన స్పష్టం చేశారు.ఈ ఒప్పందం కారిడార్‌ను సుస్థిరమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయ వాణిజ్య మార్గంగా ప్రోత్సహించనుంది. దీనిలో భాగంగా, ముంద్రా, మార్సెయిల్ ఫోస్‌ల మధ్య 'గ్రీన్ మారిటైమ్ కారిడార్' అభివృద్ధికి ఇరు పక్షాలు కృషి చేయనున్నాయి. ఇది షిప్పింగ్ రంగంలో ఉద్గారాల తగ్గింపు, సుస్థిరత పెంపునకు గ్లోబల్ ప్రయత్నాలకు తోడ్పడుతుంది.

# కొనసాగుతున్న లాభాలు.. ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే..



దేశీయ సూచీలు వరుస లాభాలతో ఫుల్ జోష్‌లో ఉన్నాయి. విదేశీ మదుపర్లు కోనుగోళ్లకు మొగ్గు చూపడం సూచీలకు పాజిటివ్‌గా మారింది. మంగళవారం విదేశీ మదుపర్లు రూ.995 కోట్లు విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అలాగే అంతర్జాతీయంగా చమురు ధరలు పడిపోవడం కూడా కలిసి వస్తోంది. దీంతో సూచీలు నష్టాల నుంచి తేరుకుని లాభాల బాట పట్టాయి. చివరకు సెనెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి

గత సెషన్ ముగింపు (83,450)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత సానుకూల వార్తలు రావడంతో లాభాల్లోకి దూసుకొచ్చింది. ఇంట్రాడే కనిష్ఠంతో పోల్చుకుంటే 600 పాయింట్లకు పైగా లాభపడింది. చివరకు సెన్సెక్స్ 283 పాయింట్ల లాభంతో 83,734 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 93 పాయింట్ల లాభంతో 25,819 వద్ద స్థిరపడింది

సెన్సెక్స్, నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బీఎస్‌ఈ లిమిటెడ్, భారత్ డైనమిక్స్, టాటా స్టీల్, సీజీ పవర్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా, అరబిందో ఫార్మా, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, కేపీఐటీ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 376 పాయింట్లు ఆర్జించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 301 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.67గా ఉంది

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్: టాప్ 10లోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్



టీమిండియా స్టార్ బ్యాటర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ అద్భుతమైన ఫామ్‌తో అదరగొడుతున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా వరుసగా రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. పాకిస్థాన్‌పై 40 బంతుల్లోనే 77 పరుగులు చేసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ ప్రదర్శనతో తాజాగా ఐసీసీ విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్ జాబితాలో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. 732 రేటింగ్ పాయింట్లతో ఎనిమిదో స్థానానికి ఎగబాకాడు.పలు అనివార్య కారణాల వల్ల దాదాపు రెండేళ్లుగా భారత జట్టుగా ఇషాన్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత దేశవాళీల్లో నిలకడగా రాణిస్తూ అద్భుతమైన ఫామ్ కనబరుస్తుండటంతో భారత సెలెక్టర్లు ఇషాన్ వైపు చూశారు. దీంతో న్యూజిలాండ్‌తో సిరీస్‌తో ఇషాన్ రీఎంట్రీ ఇచ్చాడు. టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా వరుసగా రెండు హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇదిలా ఉంటే.. ఈ టోర్నీలో వరుసగా రెండు సార్లు డకౌట్ అయినప్పటికీ అభిషేక్ శర్మ మాత్రం 891 పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ ఫిల్ సాల్ట్ 808 పాయింట్లతో ఉన్నాడు. కాగా భారత్ తరపున టాప్–10లో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. శ్రీలంక బ్యాటర్ నిస్సాంక ఆస్ట్రేలియాపై శతకంతో మూడో స్థానానికి ఎగబాకడం విశేషం.బౌలర్లలో వరుణ్ ఆధిపత్యంఐసీసీ బౌలింగ్ జాబితాలో భారత్ స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వే బౌలర్ బ్రాడ్ ఎవాన్స్ 10 స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరాడు.

ఇతర భారత బౌలర్లలో అక్షర్ పటేల్(14), బుమ్రా (15), అర్ష్‌దీప్ సింగ్ (16) స్థానాల్లో ఉన్నారు.




## వారణాసిలో కన్నడ సూపర్ స్టార్- వాట్ ఎ క్రేజీ కాంబో

సూపర్ స్టార్ మహేష్ బాబు- రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రం వారణాసి. పాన్ వరల్డ్ లెవెల్ లో చిత్రీకరణ జరుపుకొంటోంది మూవీ. గత ఏడాది నవంబర్ లో రిలీజ్ అయిన టైటిల్ గ్లింప్లెస్ ఈ సినిమాపై హై ఎక్స్ పెక్టేషన్స్ ఇచ్చాయి. సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. రుద్రగా గతంలో ఎప్పుడూ చేయని రోల్ లో మెరుపులు మెరిపించబోతోన్నాడు మహేష్ బాబు. ప్రియాంక చోప్రా, మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ది ఇందులో కీ రోల్.ఎం.ఎం. కీరవాణి సంగీతం, వీ విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తున్నారు. 2027 ఏప్రిల్ 7వ తేదీన విడుదల కాబోతోంది. ఈ విషయాన్ని వారణాసి యూనిట్ ఇదివరకే అధికారికంగా వెల్లడించింది. విడుదల తేదీని అనౌన్స్ చేస్తూ ఓ న్యూ పోస్టర్ సోషల్ మీడియాలో పోస్ట్ అయింది. అంతరిక్షం నుంచి దూసుకొచ్చిను ఓ భారీ ఉల్క.. భూమిని బద్దలు కొట్టేలా ఢీ కొట్టేలా డిజైన్ చేసిన పోస్టర్ అది. ఇది 7 ఆకారంలో కనిపించింది. వచ్చే ఏడాది జనవరి/ఫిబ్రవరి నాటికి షూటింగ్ పూర్తి కావొచ్చు.ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ కిచ్చా సుదీప్ కీలక పాత్ర పోషించనున్నట్లు తాజాగా సినీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈగ తర్వాత రాజమౌళి, సుదీప్ కాంబినేషన్లో రానున్న మరో చిత్రం ఇదే అవుతుంది. రాజమౌళి దర్శకత్వం వహించిన బాహుబలి ది బిగినింగ్ లో కూడా మెరిశాడు సుదీప్. చిన్న పాత్రే అయినా గుర్తుండిపోతుందది. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వారణాసిలో సుదీప్‌కు ముఖ్యమైన పాత్ర దక్కిందని చెబుతున్నారు.విజువల్ వండర్ గా తెరకెక్కుతోందీ ప్రిస్టేజియస్ ప్రాజెక్ట్. గ్రాఫిక్స్, ఇతరత్రా ప్యాచ్ వర్క్ ను పూర్తి చేసుకుని సినిమా ఏప్రిల్ 7న విడుదల అవుతుంది.

సినిమా చిత్రీకరణ దాదాపు 50 శాతం పూర్తయింది. సినిమా మొత్తానికీ హైలైట్.. రామాయణం ఎపిసోడ్. అత్యంత సవాల్ తో కూడుకున్నది కూడా. ఈ ఎపిసోడ్ లోనూ కిచ్చ సుదీప్ కనిపిస్తాడనే ప్రచారం జరుగుతోంది. ఆ క్యారెక్టర్ కు అతనైతేనే సూట్ అవుతాడని రాజమౌళి భావిస్తున్నారు. సుదీప్ ఎంట్రీపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.




## సత్యదేవ్ కొత్త సినిమా షురూ.. క్లాప్ కొట్టిన అనిల్ రావిపూడి

యువ నటుడు సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న 15వ చిత్రం బుధవారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో వైభవంగా ప్రారంభమైంది. లక్ష్మీనారాయణ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని త్రిషూల్ విజినరీ స్టూడియోస్ పతాకంపై నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సత్యదేవ్‌కు జోడీగా 'జాతిరత్నాలు' ఫేమ్ ఫరియా అబ్దుల్లా నటిస్తుండగా, ప్రముఖ గాయకుడు రామ్ మిర్యాల ఈ సినిమాతో పూర్తిస్థాయి సంగీత దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు.


ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుకకు సినీ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, నిర్మాత వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్నేహం నేపథ్యంలో సాగే పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం 'రావుబహదూర్', 'గరుడ చాప్టర్-1' వంటి వైవిధ్యమైన సినిమాలతో బిజీగా ఉన్న సత్యదేవ్, ఈ కొత్త ప్రాజెక్టుతో మరో ఆసక్తికరమైన జోనర్‌లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## బర్త్‌డే స్పెషల్.. మరో ఇంటెన్స్ రోల్‌లో అనుపమ పరమేశ్వరన్



టాలీవుడ్ క్యూట్ సెన్సేషన్, పాన్ ఇండియా నటి అనుపమ పరమేశ్వరన్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ఆమె ప్రధాన పాత్రలో ఒక భారీ సైకలాజికల్ థ్రిల్లర్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఎస్ కే గీ ఎంటర్టైన్మెంట్ మరియు బెంచ్‌మార్క్ స్టోరీటెల్లర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆర్జే షాన్ దర్శకత్వం వహించబోతున్నాడు. గతంలో అనుపమ మరియు షాన్ కాంబినేషన్‌లో వచ్చిన ఒక షార్ట్ ఫిల్మ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై సెన్సేషన్ క్రియేట్ చేయడంతో, ఇప్పుడు అదే జోడీ వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతుంది. శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ఒక ప్రముఖ స్టూడియో భాగస్వామ్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందనుంది.ముఖ్యంగా ఈ చిత్ర నిర్మాత ప్రేరణ అరోరా గతంలో బాలీవుడ్‌లో 'రుస్తుం', 'ప్యాడ్ మ్యాన్', 'టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ' వంటి జాతీయ స్థాయి విజయవంతమైన చిత్రాలను నిర్మించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవలే 'జటాధర' మూవీని పట్టాలెక్కించిన ఈ సంస్థ, ఇప్పుడు అనుపమతో ఈ ఇంటెన్స్ థ్రిల్లర్‌ను అనౌన్స్ చేయడం విశేషం. మే నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా టైటిల్‌ను త్వరలోనే వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది. 'ప్రేమమ్', 'కార్తికేయ 2', 'రాక్షసుడు' వంటి హిట్స్‌తో సౌత్ ఇండియాలో బిజీ హీరోయిన్‌గా మారిన అనుపమ, ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌తో తన నటనలో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతోంది. ఇక ఆమె పుట్టినరోజు కానుకగా వచ్చిన ఈ ప్రకటనతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

## లోక చాప్టర్ 2పై కళ్యాణి ప్రియదర్శన్ క్రేజీ న్యూస్ కళ్యాణి ప్రియదర్శన్



కళ్యాణి ప్రియదర్శన్ నస్లేన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 2025 ఆగస్టు 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. లోక 5 పార్టుల సిరీస్‌గా రాబోతుందని ప్రమోషనల్ ఈవెంట్స్‌లో డొమినిక్ అరుణ్ టీం ఇప్పటికే ఓ వార్తను షేర్ చేసిందని తెలిసిందే.కాగా ఇటీవలే సీక్వెల్ లోక చాప్టర్ 2ను కూడా ప్రకటించేశారు. క్రేజీ సీక్వెల్‌పై ఆసక్తికర వార్తను షేర్ చేసింది కళ్యాణి ప్రియదర్శన్. 'ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ నడుస్తుంది. 2026 సెప్టెంబర్ నుంచి షూటింగ్ మొదలవుతుందని భావిస్తున్నా. అవును నేను కూడా సీక్వెల్‌లో భాగం అవుతున్నా. సినిమా కోసం వెయిట్ చేయండి..'అంటూ చెప్పుకొచ్చింది. కళ్యాణి ప్రియదర్శన్ కామెంట్స్‌తో లోక చాప్టర్ 2పై అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. సీక్వెల్‌కు జేక్స్ బిజోయ్ సంగీతం అందించనున్నాడు.

సెకండ్ పార్ట్‌లో టోవినో థామస్ హీరోగా నటించనుండగా.. డొమినక్ అరుణ్ డైరెక్ట్ చేయబోతున్నాడు. చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే. మరి రెండో పార్ట్ ఎలాంటి వసూళ్లు రాబడుతుందనేది ఆసక్తికరంగా మారింది.


## నిర్మాతగా నిత్యా మీనన్ కొత్త ప్రయాణం.. అఫీషియల్‌గా ప్రకటించిన పవన్ హీరోయిన్



ప్రముఖ నటి, జాతీయ అవార్డు గ్రహీత నిత్యా మీనన్ తన సినీ ప్రయాణంలో మరో కీలక మైలు రాయిని చేరుకున్నారు. నటిగా ఇప్పటికే విభిన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారం ఎత్తు తున్నా రు. 'కేయూరి ప్రొడక్షన్స్' పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడి యా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడ ియోలో తన నిర్మాణ సంస్థ లక్ష్యాలు, దృక్పథం గురించి నిత్యా మీనన్ స్పష్టత ఇచ్చారు. కేవలం వాణిజ్య పరమైన సినిమాలకే పరిమితం కాకు ండా, బలమైన కథా నేపథ్యం ఉన్న చిత్రాలు, లోతైన భావోద్వేగాలను కలిగించే పాత్రలు, సమాజంపై ప్రభావం చూపగల కథాంశాలకే తన బ్యానర్ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.సినిమా అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది ప్రేక్షకులతో ఒక భావోద్వేగ బంధాన్ని ఏర్పరచే శక్తి కలిగిన మాధ్యమమని ఆమె అభిప్రాయపడ్డారు. గత ఏడాది వరుసగా మూడు విభిన్న చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన నిత్యా, ఇప్పుడు నిర్మాతగా కూడా తన ముద్ర వేయాలని సంకల్పించుకున్నారు. ప్రస్తుతం ఈ బ్యానర్ కింద ఎలాంటి ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించకపోయినా, ముందుగా తనకు ఉన్న నటనా కమిట్‌మెంట్‌లను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. నటిగా కొనసాగుతూనే, అభిరుచి గల నిర్మాతగా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు.విభిన్న కథలను ఎంచుకోవడంలో,ప్రత్యేక స్థానం ఉంది.

## 'ప్రేమాభిషేకం'కు 45 ఏళ్లు.. ప్రత్యేక వీడియో షేర్ చేసిన అన్నపూర్ణ స్టూడియోస్

తెలుగు సినీ చరిత్రలో అద్భుత దృశ్యకావ్యం, నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచిపోయిన 'ప్రేమాభిషేకం' చిత్రం విడుదలై నేటికి 45 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక మైలురాయిని పూర్తి చేరుకున్న సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసి ఏఎన్ఆర్‌కి ఘనంగా నివాళులు అర్పించింది.దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వంలో, అక్కినేని వెంకట్ మరియు నాగార్జున నిర్మాణంలో 1981 ఫిబ్రవరి 18న విడుదలైన ఈ చిత్రం అప్పట్లో సరికొత్త రికార్డులను సృష్టించింది. ముఖ్యంగా ఎనిమిది కేంద్రాలలో ఏకధాటిగా 365 రోజులకు పైగా ప్రదర్శితమై, తెలుగు చిత్ర పరిశ్రమలో తొలి 'ప్లాటినమ్ జూబ్లీ' చిత్రంగా చరిత్రలో నిలిచిపోయింది. చక్రవర్తి అందించిన స్వరకల్పనలో "వందనం.. అభివందనం", ఉన్నాయి.




Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794